క్లుప్తంగా

చెట్లకు రాఖీ



నెహ్రూసెంటర్: ప్రజాహృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మనగర్‌లో ఆక్సిజన్ ఇచ్చే చెట్లకు పసుపు కుంకుమ పెట్టి, రాఖీ కట్టి వృక్ష పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న, ఎంఎస్పీ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య మాట్లాడుతూ.. చెట్లు లేనిదే మానవాళికి మనుగడ లేదని, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎండి.రజియా, సునీత, పద్మ, యాకమ్మ, పాష పాల్గొన్నారు.

హాస్టల్ వద్ద పడిగాపులు



కేసముద్రం: రాఖీ పండుగకు గాను రాష్ట్ర ప్రభుత్వం గురుకుల హాస్టళ్లకు సెలవు ప్రకటించలేదు. ఈమేరకు సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని గురుకుల బాలికల హాస్టల్‌లో ఉన్న సోదరీమణులతో రాఖీలను కట్టించుకునేందుకు దూరప్రాంతాల నుంచి సోదరులు వచ్చారు. అయితే హాస్టల్ లోపలికి అనుమతి లేదని ఉపాధ్యాయులు చెప్పడంతో, గేటు వద్ద కుటుంబ సభ్యులు నిరీక్షించారు. చివరకు గేటు తెరవడంతో లోనికి వెళ్లి సోదరీమణులను కలిసి, వారితో రాఖీలను కట్టించుకున్నారు.

మిరపనారుపై గడ్డి మందు పిచికారీ

డోర్నకల్: మండలంలోని పెరుమాళ్ల సంకీస గ్రామంలో ఇద్దరు రైతులకు చెందిన మిరప నారుపై గుర్తు తెలియని వ్యక్తులు గడ్డిమందు పిచికారీ చేశారు. గ్రామానికి చెందిన ఉపేందర్, కోటేశ్వర్‌రావు ఎనిమిదెకరాల భూమి కౌలుకు తీసుకుని మిరపపంట సాగు చేసేందుకు విత్తనాలు నాటాడు. నారు పెరుగుతున్న దశలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డిమందు పిచికారీ చేయడంతో నారు చనిపోయింది. తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు బాధిత రైతులు సోమవారం తెలిపారు.

ఇనుగుర్తి ఏఓగా మహేందర్



కేసముద్రం: కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలానికి తొలి ఏఓగా భుక్య మహేందర్ సోమవారం స్థానిక రైతువేదిక భవనంలో బాధ్యతలను స్వీకరించాడు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం నుంచి మహేందర్ బదిలీపై ఇక్కడికి వచ్చాడు.

గాయత్రి హోమం



దంతాలపల్లి: మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో పద్మశాలీలు సోమవారం గాయత్రి హోమం చేశారు. ప్రతి సంవత్సరం జంధ్యాల పౌర్ణమి పురస్కరించుకుని హోమం చేయడం అనాధిగా వస్తుందని పద్మశాలీలు తెలపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తేలిక మాణిక్యం, సత్యనారాయణ, భిక్షం, ఉపేందర్, శ్రీను, నర్సయ్య పాల్గొన్నారు.

జంధ్యాల పౌర్ణమి వేడుకలు

కేసముద్రం: మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం భవనంలో జంధ్యాల వేడుకలను సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, కోశాధికారి మామిడాల శ్రీనివాస్, సామల రమేష్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తీజ్ వేడుకలు



నెల్లికుదురు: మండలంలోని వివిధ తండాల్లో గిరిజనులు నిర్వహించిన తీజ్ పండుగలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

తిర్లాపురంలో..



గార్ల: మండలంలోని తిర్లాపురం గ్రామంలో సోమవారం బంజారా గిరిజనులు తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాలోత్ బాలాజీ, మాలోత్ శాంతికుమార్, భూక్యా శంకర్, మాలోత్ శ్రీను, లాల్‌సింగ్, పూల్‌సింగ్, మంగ్యా పాల్గొన్నారు.

ప్రేమానురాగాలకు ప్రతీక 'రాఖీ'

అన్నా-చెల్లెళ్లు, అక్కా-తమ్ముళ్లకు మధ్య ఉండే ప్రేమానురాగాలకు ప్రతీకగా ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే రాఖీ పండుగ సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.. చెల్లెళ్లు అన్నలకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. ఆడబిడ్డల కాళ్లు మొక్కి సోదరులు ఆశీర్వాదం తీసుకుని ఆనందంగా గడిపారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: సోదరుడికి రాఖీ కడుతున్న సోదరీమణులు



బయ్యారం: సీఐ రవికుమార్‌తో పాటు సిబ్బందికి రాఖీలు కడుతున్న మహిళా కానిస్టేబుల్



చిన్నగూడూరు: రాఖీ కడుతున్న చిన్నారులు



తొర్రూరులో: విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు



మహబూబాబాద్ రూరల్: పోలీస్ అధికారులకు రాఖీ కడుతున్న మహిళా కానిస్టేబుళ్లు



మరిపెడ రూరల్: వీరారంలో..



గార్ల: అన్నకు రాఖీ కడుతున్న సోదరి



కేసముద్రం: సోదరులకు రాఖీ కడుతున్న సోదరి



కేసముద్రం: కాంగ్రెస్ నాయకుడు సమ్మయ్యగౌడ్‌కు రాఖీ కడుతున్న మహిళలు



కురవి: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క



డోర్నకల్‌లో రాఖీ పండుగ వేడుకలు..



గూడూరు: తమ్ముడికి స్వీట్ తినిపిస్తున్న సోదరీ



కొత్తగూడలో..



పెద్దవంగర: అవుతాపురంలో..

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్



గూడూరు: మండల కేంద్రానికి చెందిన నల్లగొండ అనిల్‌ను బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు మోర్చా జిల్లా అధ్యక్షుడు తుర్పటి సాయిముకేశ్ సోమవారం తెలిపారు.

కార్మికుల పక్షాన ఏఐటీయూసీ

నెహ్రూసెంటర్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. లారీ, టిప్పర్ డ్రైవర్స్ 50 మంది కుటుంబాల కార్మికులు సోమవారం ఏఐటీయూసీలో చేరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.అజయ్‌సారథిరెడ్డి, రేషపల్లి నవీన్, నాయకులు శ్రావణ్, కుమార్, మహేందర్, సతీష్, రాము, సునీల్, ప్రభాకర్ పాల్గొన్నారు.

భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

నెల్లికుదురు: ఈనెల 21న మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి ఆశోదభాస్కర్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు అన్నారు. కార్యక్రమంలో గార అనిల్, సంజీవ, వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

గూడూరు: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య మిత్రగా పని చేస్తున్న రాసాల శ్రీనివాస్ వేతనాల పెంపు, ఆరోగ్య మిత్రలకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలనే పలు సమస్యల పరిష్కారానికి చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు ఆస్పత్రి వైద్యులకు సోమవారం నోటీసు అందించారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

నెహ్రూసెంటర్: సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ ఎలాంటి కొర్రీలు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం 45శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. ఈనెల 22న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ నుంచి సుందరయ్య పార్క్ వరకు ర్యాలీ, ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, రాజు, నరేష్, వెంకన్న, పాషా, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఏజెన్సీ మండలాలకు నీళ్లు అందించాలి



మాట్లాడుతున్న జడ సత్యనారాయణ

గార్ల: సీతారామ ప్రాజెక్ట్ జలాలు ఏజెన్సీ మండలాలకు రాకుండా ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన అఖిలపక్షం నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏజెన్సీ మండలాలకు నీళ్లు అందించేందుకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా టేకులపల్లి మండలంలోని రోళ్లపాడు రిజర్వాయర్‌గా చేసి ఏజెన్సీ మండలాలకు నీళ్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, లక్ష్మణ్‌నాయక్, సక్రు, సత్యం పాల్గొన్నారు.

రుణమాఫీపై అనవసర రాద్ధాంతం

కురవి: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీపై బీఆర్ఎస్ నాయకులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని, సీఎం రేవంత్‌రెడ్డికి మంచిపేరు వస్తుందనే అక్కసుతో ఆరోపణలు చేస్తున్నారని సీరోలు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు విమర్శించారు. సోమవారం సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామ స్టేజీ వద్ద కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరి రైతులకు రుణమాఫీ అందలేదని, అందని రైతులు వ్యవసాయ శాఖ అధికారి వద్దకు వెళ్తే మాఫీ వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మహబూబ్‌పాషా, నాయకులు జెర్రిపోతుల మహేష్, జాటోత్ లక్ష్మణ్‌నాయక్, రాయభారపు వినయ్, కందుల యాకూబ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేణు

అటెన్షన్ ప్లీజ్

పాఠశాల పక్కన మురుగు నీరు



డోర్నకల్: మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల పక్కన ఖాళీ ప్లాట్లలో నీరు నిల్వడంతో పాఠశాల బాలికలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలతో యాదవనగర్ ప్రాంతం నుంచి వరదనీరు చేరడంతో దోమలు, దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : నరేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్
ఫోన్‌నంబర్: 93901 21800

గుండెపోటుతో జీపీ కార్మికుడు మృతి

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గుముడవెల్లి వీరయ్య(55) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ అప్సర్ పాషా కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం దహన సంస్కారాలకు రూ.10వేల ఆర్థికసాయం అందించారు.

సమగ్ర విచారణ జరిపించాలి

తొర్రూరు: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని వామపక్షాల పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ యాకుబ్, మహేందర్, కిరణ్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

బంజారనగర్‌లో అన్నదానం

తొర్రూరు రూరల్: డివిజన్ కేంద్ర పరిధిలోని దుబ్బతండాలో తీజ్ పండుగను పురస్కరించుకొని ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ధారావత్ సునీతజైసింగ్, ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గిరిజనులు సంప్రదాయాలను కొనసాగించేందుకు అత్యంత వైభవంగా తీజ్ పండుగ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కృష్ణ, జగదీష్, దినేష్, సుధీర్, జయపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భుజేందర్‌కు పురస్కారం

పాలకుర్తి టౌన్: తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని బమ్మెర గ్రామానికి చెందని పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ పురస్కారం అందుకున్నారు. ఈ నెల 18న ఆంధ్రప్రదేశ్‌లోని బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేడ్కర్ కమ్యూనిటీ భవనంలో శ్రీశ్రీ కళావేదిక ముందస్తు నిర్వహించిన 138వ శతాధిక కవి సమ్మేళన తెలుగు భాషా దినోత్సవ సంబురాల్లో ఆయన కవిత గానంకు పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా కవులు, సాహితీవేత్తలు పురస్కార గ్రహీత భుజేందర్‌ను అభినందించారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



డోర్నకల్: దాగూరే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



గూడూరు: జెండా ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్

డోర్నకల్: స్థానిక మజీద్ కాంప్లెక్స్‌లో సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రఫీ పితామహుడు లుయిూస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కొలిపాక పుల్లారావు, అజీమ్, పోటు శేఖర్, సత్యనారాయణ, వీరబోయిన ఉపేందర్, భాస్కర్, కొలిపాక సాయికుమార్, పాషా, రాజు పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాలచందర్, నాసర్, శ్రీరామ్, వెంకట్, ప్రభాకర్, లాల్‌సింగ్, చంద్రశేఖర్, నరసింహ, ముఖేష్, అజయ్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

తొర్రూరు: వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ లయన్స్ క్లబ్, సేవా తరుణి సంస్థల వారి ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సేవా తరుణి సంస్థ అధ్యక్షురాలు వాణి, రేవూరి శ్రీదేవి, రాజసుకన్య, శైలజ, శ్రీదేవిరెడ్డి, రేణుక, రజిత పాల్గొన్నారు.



తొర్రూరు: ర్యాలీ నిర్వహిస్తున్న సంస్థల బాధ్యులు

ఆహ్లాదం.. ఆకర్షణీయం



చిన్నవంగర క్రాస్-బావోజీతండా మధ్య..

పెద్దవంగర: రోడ్డుకు ఇరువైపుల ఏపుగా పెరిగిన పచ్చని చెట్లు ఉండడంతో ఈ దారి గుండా ప్రయాణించే బాటసారులకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. అడవిని తలపించేలా పచ్చని వాతావరణంలో ప్రయాణం చేస్తున్నట్లుగా ఇదిగో ఇలా ఆకర్షణీయంగా కనువిందు చేస్తున్నాయి. ఇంతటి ఆహ్లాదకరమైన రహదారి మండలంలోని చిన్నవంగర స్టేజీ మీదుగా చిట్యాల గ్రామానికి వెళ్లే బావోజీ తండా ముఖద్వారం వద్ద ఆకుపచ్చని ద్వారం ప్రజలను ఆకట్టుకొట్టుంది. వాహనదారులు, పాదాచారులు పచ్చటి అందాలకు ఫిదా అవుతున్నారు.

రెండోరోజు పాతతండాలో వైద్యశిబిరం



సాక్షి ఎఫెక్ట్..

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని పాతతండాజీపీలో రెండోరోజు సోమవారం ఇనుగుర్తి పీహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. పాతతండాలో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు జ్వరాల బారిన పడుతుండడంతో ఈనెల 18న 'సాక్షి' దినపత్రికలో మంచం పట్టిన పాత తండా అనే శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఆదివారం వైద్యశిబిరం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా సోమవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో మెడికల్ ఆఫీసర్ సురేష్ వైద్యసిబ్బందితో కలిసి, పలువురికి వైద్యపరీక్షలు చేసి, రక్తనమూనాలను సేకరించారు.